



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, ఆగస్టు 2, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు

వంటకంలో ఉప్పు లాంటి వారు.. వారు లేకుంటే రాజకీయాలు లేవు

దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్ మీడియా పేరుతో అరాచకాలు

నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

# దిగజారుతున్న జర్నలిజం

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడా నికి కమ్యూనిస్టు ఉద్యమాలే కారణమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 2004, 2023లలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో కమ్యూనిస్టులు సహకారం అందించారని తెలిపారు. ఈ అధికారం ఇలాగే కొనసాగడానికి, మరోసారి తాము అధికారంలోకి రావడానికి కూడా కమ్యూనిస్టులు సహ కరించాలని కోరారు. కమ్యూనిస్టులు ఒక పార్టీని అధికారంలోకి తీసుకురావడంకంటే, అధికారంలో ఉన్నోడిని దించేయటంలో ముందుంటారని చురకలంటించారు.

**హైదరాబాద్:** ప్రజా సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని

మిగతా 2లో

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి



బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా

ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో

నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి

కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు

లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్:** సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది

మిగతా 2లో



# మోదీ.. ఎందుకీ ఖామోషీ?

టారిఫ్‌లు, వివాదాస్పద వ్యాఖ్యలతో ట్రంప్ ట్రేడ్ వార్

అమెరికా అధ్యక్షుడి చర్యలను తూర్పారబట్టిన పలు దేశాలు

ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ కౌంటర్

నిందలు వేస్తూ బలిపశువులను చేయడం ఆపేయాలన్న చైనా

భారత్‌పై సుంకాలతోపాటు నోరుపారేసుకొన్న డొనాల్డ్ ట్రంప్

అయినప్పటికీ, ఇంతవరకూ నోరు తెరవని ప్రధాని మోదీ

అమెరికాపై ప్రతీకార చర్యలు ఉండబోవన్న ప్రభుత్వ వర్గాలు

**హైదరాబాద్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు 56 అంగుళాల ఛాతీ చిన్నబోయింది. తమపై టారిఫ్‌లు వేసిన ట్రంప్‌ను మిగతా దేశాలు చీల్చి చెండాడుతున్నప్పటికీ, భారత ప్రధాని మోదీ మాత్రం మౌన ముద్రనే ఆశ్రయిస్తున్నారు. భారత్‌పై ట్రంప్ టారిఫ్‌ల వాత విధించినా, డెడ్ ఎకానమీ అని

మిగతా 2లో

## ఆర్టీసీ ప్రయాణికులకు
# వరుస షాక్‌లు

ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ వరుస షాకులిస్తుంది

2లో

కొన్ని రోజుల క్రితమే బస్ పాస్ ఛార్జీలను పెంచింది

వీటిని 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది

పాస్ ధరలను సైతం పెంచుతూ నిర్ణయం తీసుకుని సామాన్యుల జేబుకు చిల్లు

బస్ పాస్ కోసం సామాన్యులు సుమారు 2 వేల రూపాయల వరకు ఖర్చు

ఎయిర్‌పోర్టు రూట్లలో నడిచే పుష్పక్ బస్సుల్లో ఏకంగా రూ. 100 పెంచింది






# సిఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ– అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు

మిగతా 2లో

## డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి
# ముహూర్తం ఖరారు

తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ శుభవార్త

డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని శ్రావణ మాసంలో ప్రారంభిస్తామనిమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనారు

అర్హులైన ప్రతి కుటుంబానికీ సొంతింటి కలను నెరవేర్చే దిశగా అడుగులు

ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ

కంటోన్మెంట్ నియోజకవర్గంలోనే 1,150 కొత్త రేషన్ కార్డులు

2లో



# గొర్రెల పంపిణీ పథకం.. రూ.1,000 కోట్ల పైగా అవినీతి

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో భారీ ఎత్తున అవినీతి

కుంభకోణంలో ఏకంగా రూ. వెయ్యి కోట్లకు పైగా అక్రమాలు

తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీ జి. కల్యాణ్ కుమార్ ఇంట్లో సోదాలు

200కు పైగా బ్యాంకు ఖాతాలకు చెందిన పాస్ బుక్‌లు, చెక్ బుక్‌లు, డెబిట్ కార్డులు స్వాధీనం

31 మొబైల్ ఫోన్లు, 20 సిమ్ కార్డులను కూడా స్వాధీనం చేసుకున్నారు

కాగ్ ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు వెల్లడయ్యాయి

**హైదరాబాద్:** తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో భారీ ఎత్తున అవినీతి జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణంలో ఏకంగా రూ. వెయ్యి కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సంచలన ప్రకటన చేసింది. ఈ కేసు మనీలాండరింగ్ కోణంలో విచారించిన ఈడీ అధికారులు, హైదరాబాద్‌లోని 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.

**ఈడీ దర్యాప్తులో షాకింగ్ వివరాలు..**

ఈడీ అధికారులు గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని

మిగతా 2లో



# నేడు రామంతపూర్ స్ఫూర్తి డిగ్రీ మహిళా కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

**హాజరుకానున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మణ రెడ్డి,**

**డా, గాదరి కిషోర్ కుమార్, సుధా పవన్, డా, సృజన,డా, సుధా జానీ**





రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : రామంతపూర్ స్ఫూర్తి డిగ్రీ మహిళా కళాశాలలో గ్రాండ్ ఫెస్టివల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించనున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మణ్ రెడ్డి, మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, సినీ పరిశ్రమ డైరెక్టర్ సుధా పవన్ వీర కుమార్, మిస్ యూనివర్స్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ సృజన, మిస్ ఇండియా ఆసియా పాలిటిక్ షోకాచ్ మోడల్ సుధా జానీ ప్రత్యేక అతిథులుగా పాల్గొననున్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఉన్నత విద్యను అభ్యసించి,గ్రాడ్యుయేషన్ రోజు స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, అతిథుల చేతుల మీదుగా విద్యార్థినీలకు డిప్లమాలు ప్రధానం చేసి వేడుక నిర్వహిస్తారు, విద్యా సంవత్సరంలో పూర్తి చేసుకున్న విద్యార్థులు పట్టాలు అందుకుంటారు, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఉపన్యాసం, ఈ కార్యక్రమంలో పాల్గొనే ముఖ్య అతిథుల ఉపన్యాసాలు, గ్రాడ్యుయేట్స్ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి ఫోటోలు దిగడం జరుగుతుందని తెలిపారు

---



## పార్లమెంట్‌లో ఆగని రగడ

సహకరించా లని పదేపదే విజ్ఞప్తి చేసినా వారు వినిపించు కోకపోవడంతో ఉభయసభలను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ప్రకటించారు. అంతకుముందు రాజ్యసభలో వెల్‌లోకి దూసుకొచ్చిన ప్రతిపక్ష సభ్యులను మార్షల్స్ అడ్డుకున్నారు. దీనిపై విపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌ను పారామిలటరీ దళం అదుపులోకి తీసుకుందని మండిపడ్డారు. మరోవైపు లోక్‌సభలో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కానిస్టిట్యూయెన్స్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు%-%2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు%-%2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు%-%2024ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

**స్పీకర్ ఓం బిర్లాకు విపక్షాల లేఖ**

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై తక్షణమే లోక్‌సభలో ప్రత్యేక చర్చ నిర్వహించాలని కోరుతూ స్పీకర్ ఓం బిర్లాకు ప్రతిపక్ష సభ్యులు లేఖ రాశారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ సవరణ ప్రక్రియ నిర్వహించడంపై వారు అనుమానాలు వ్యక్తంచేశారు. దేశంలో గతం ఇలాంటి పరిణామం ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం సంకేతాలిస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రక్రియ ఉద్దేశం పట్ల సందేహాలున్నాయని వెల్లడించారు. స్పీకర్‌కు రాసిన లేఖపై రాహుల్ గాంధీ(కాంగ్రెస్), టీఆర్ బాలు(డీఎంకే), సుప్రియా సూలే(ఎన్సీపీ), లాల్‌జీ వర్మ(సమాజ్‌వాదీ పార్టీ) తదితరులు సంతకాలు చేశారు.

**హరివంశ్‌కు మల్లికార్జున ఖర్గే లేఖ**

రాజ్యసభలో వెల్‌లో భద్రతా సిబ్బంది తమను అడ్డుకోవడం పట్ల విపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. అక్కడ సీఐఎస్ఎఫ్ సిబ్బంది కనిపించడం తమను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ మేరకు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కు ఖర్గే శుక్రవారం లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతితో నిరసన తెలిపే హక్కుకు కాలరాసే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. భవిష్యత్తులో సీఐఎస్ఎఫ్ సిబ్బంది రాజ్యసభ వెల్‌లోకి రాకుండా నియంత్రించాలని హరివంశ్‌ను కోరారు. పార్లమెంట్ ఉభయసభల లోపల భద్రతపై ప్రభుత్వానికి సంబంధం లేదని, అది సభాపతుల పరిధిలోని అంశమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టంచేశారు.

---

### రేవంత్ మౌనం వల్లే

# లోకేశ్ బరితెగింపు

వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవ డంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. హరీశ్‌రావు శుక్రవారం తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లోపాయికారి ఒప్పందం చేసుకుని సహకరిస్తున్నందునే ఏపీ సీఎం చంద్రబాబు ఆడిందే ఆట అన్నట్లుగా వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. లోకేశ్ ప్రకటనపై సీఎం రేవంత్, మంత్రులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బనకచర్ల అంశం ఎజెండాలో ఉంటే చర్చకు వెళ్లబోమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రకటిస్తే, సీఎం రేవంత్ మాత్రం భేటీకి హాజరై కమిటీ ఏర్పాటుకు అంగీకరించార ని మండిపడ్డారు. బనకచర్లపై చంద్రబాబు అనుస రిస్తున్న బుల్డోజ్ విధానానికి బీజేపీ, కాంగ్రెస్ మౌనమే కారణమని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రయోజనా లను పక్కన పెట్టి చంద్రబాబు, బీజేపీ మెప్పుకోసం సీఎం రేవంత్ ప్రయత్నిస్తు న్నారని ధ్వజమెత్తారు. అధికారం, మందబలాన్ని చూసుకుని బనకచర్లపై లోకేశ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు.



**నీళ్లు తీసుకుపోతే ఊరుకుంటామా?**

గోదావరిలో మిగులు జలాలు ఉంటే కేంద్ర ప్రభుత్వ సంస్థలు బనకచర్లపై ఏపీ పంపిన డీపీఆర్‌ను ఎందుకు వెనక్కి తిప్పి పంపాయని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చిల్లు పెట్టి నీళ్లు తీసుకెళ్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోలేదని చెప్తున్న నారా లోకేశ్.. ఆ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ తన తండ్రి చంద్ర బాబు కేంద్రానికి రాసిన 7 లేఖల గురించి తెలుసుకో వాలని హితవు పలికారు. కాళేశ్వరం మీద కుట్ర చేసి, మేడి గడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోయకుండా ఏపీకి తరలించుకు పోయే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. బనకచర్లను ఏపీ కట్టి తీరితే, తాము అడ్డుకుని తీరుతా మని స్పష్టంచేశారు. 'గోదావరి నదిలో మా వాటాను అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నా మని లోకేశ్ అంటున్నారు. గతంలో బాబ్లీ, ఆల్మట్టిపై చంద్ర బాబు చేసిన పోరాటాలు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చ గొట్టేందుకేనా? సుప్రీంకోర్టుకు వెళ్లి అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ హక్కులను కాపాడుతుంది. అనుమతు లు తెచ్చుకునే పద్ధ తి మీకు తెలిస్తే, ఆపే పద్ధతి కూడా మాకు తెలుసు. బనక చర్ల ద్వారా గోదావరి నీళ్లు మాత్రమే కాదు, కృష్ణా నీళ్లను కూడా తరలించుకు పోయే కుట్రను చంద్రబాబు బయట పెట్టారు. నాగార్జునసాగర్ కుడి కాల్వ సామర్థ్యాన్ని రెట్టింపు చేయడం వెనుక ఈ కుట్ర దాగి ఉంది. లోక్‌సభలో కాంగ్రెస్, బీజేపీకి తెలంగాణ నుంచి 8 మంది చొప్పున ఎంపీలున్నా బనకచర్లపై వాయిదా తీర్మాణం ఇచ్చి రాష్ట్ర హక్కు లను కాపాడటం లేదు'అని హరీశ్‌రావు మండిపడ్డారు.

---

# అణు బాంబు లాంటి సాక్ష్యం ఉంది

**ఓట్ల చౌర్యానికి పాల్పడుతున్న అధికారులు శిక్ష అనుభవించాల్సిందే**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టీకరణ**



న్యూఢిల్లీ: ఎన్నికల సంఘం(ఈసీ) తీరుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార బీజేపీకి మేలు చేయడమే లక్ష్యంగా ఈసీ ఓట్ల చౌర్యానికి పాల్పడుతోందని ఆరోపించారు. ఈ ఓట్ల చోరీని నిరూపించడానికి తమ వద్ద అణు బాంబు లాంటి సాక్ష్యం ఉందని స్పష్టంచేశారు. ఈ అణు బాంబు పేలితే దాక్కోవడానికి ఈసీకి దేశం లో ఎక్కడా చోటు దొరకదని అన్నారు. ఓట్ల చౌర్యానికి పాల్పడుతున్న అధికారులు ఎప్పటికైనా శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. రాహుల్ గాంధీ శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. ఓట్ల చౌర్యంపై తమ వద్ద 100 శాతం సాక్ష్యం ఉందన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్) పూర్తయ్యి ముసాయిదా జాబితాను విడుదల చేసిన రోజే ఎన్నికల సంఘంపై రాహుల్ ఆరోపణలు గుప్పించడం గమనార్హం. కొందరి ఓట్లు తొలగించడం, కొత్తగా ఓటర్లను చేర్పించడం సాధారణ విషయం కాదని ఆయన పేర్కొన్నారు. బీజేపీ కోసమే ఈ తతంగం సాగుతోందన్నారు. 2023లో జరిగిన మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, గత ఏడాది జరిగిన లోక్‌సభ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్లు తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. మహారాష్ట్రలో ఓట్ల చౌర్యం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరిట ఎన్నికల ముందు కొత్తగా కోట్లాది మంది ఓటర్లను జాబితాలో చేర్చారని పేర్కొన్నారు. దీనిపై పూర్తి వివరాలు ఇవ్వాలని కోరితే ఎన్నికల సంఘం స్పందించలేదని విమర్శించారు. అందుకే తామే సొంతంగా ఆరు నెలలపాటు పరిశోధన చేశామని, అణు బాంబు లాంటి సాక్ష్యం లభించిందని వ్యాఖ్యానించారు. ఓట్లను దొంగతనం చేయడం దేశ ద్రోహం కంటే తక్కువేమీ కాదన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులు పదవీ విరమణ చేసి ఎక్కడున్నా సరే వెతికి పట్టుకుంటామని తేల్చిచెప్పారు. దేశానికి వ్యతిరేకంగా పని చేసిన వ్యక్తులకు శిక్ష తప్పదన్నారు.

**రాహుల్ ఆరోపణలు పట్టించుకోవద్దు**

ఓటర్ల జాబితా రూపకల్పనలో అక్రమాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేస్తున్న వరుస ప్రకటనలపై ఎన్నికల సంఘం శుక్రవారం స్పందించింది. బాధ్యతారహితమైన, నిరాధార ఆరోపణలు పట్టించుకోవద్దని.. పారదర్శకంగా, నిజాయతీగా విధులు నిర్వర్తించాలని తమ అధికారులకు సూచించింది. ఓట్ల చౌర్యం అంటూ ప్రతిరోజూ వస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చిచెప్పింది. ఆరోపణల గురించి పట్టించుకోకుండా ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలని ఈసీ పేర్కొంది. దేశంలో ఎన్నికలు పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు స్పష్టంచేసింది.

---



## కాళేశ్వరం నివేదికపై కమిటీ

తదుపరి తీసుకోవాల్సిన చర్యలను ఖరారు చేసే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డికి నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి కాళేశ్వరం కమిషన్ నివేదికను శుక్రవారం సీల్డ్ కవర్లలో అందజేశారు. నివేదికను అందుకున్న వెంటనే దానిపై అధ్యయనం కోసం కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశాలు జారీచేశారు. 4న జరిగే మంత్రివర్గ సమావేశంలోపు నివేదిక సారాంశాన్ని ఈ కమిటీ అందించనుంది. కేబినెట్‌లో చర్చించిన తర్వాత రానున్న అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో నివేదికను ప్రభుత్వం సభ ముందుంచే అవకాశాలు ఉన్నాయి. శాసనసభలో దీనిపై చర్చించాకే తదుపరి చర్యల దిశగా అడుగులు పడతాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, నివేదిక అందించే సమయంలో అక్కడే ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో సీఎం కొద్దిసేపు చర్చించినట్లు తెలిసింది.

**ప్రణాళిక లోపమేనా?**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ 2023 అక్టోబర్ 21న కుంగిపోగా.. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం బుంగలు ఏర్పడి నీళ్లు సీపేజీ అయిన విషయం విదితమే. ఈ నిర్మాణ లోపాలతోపాటు అవినీతి ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో విచారణ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బరాజ్‌లకు సంబంధించి ప్రణాళిక, నమూనాలు, నాణ్యత, నిర్వహణ ప్రధాన లోపాలు కాగా, స్థల ఎంపిక కూడా ఇందుకు కారణమన్న అభిప్రాయాన్ని కమిషన్ తన నివేదికలో వ్యక్తంచేసినట్లు చెబుతున్నారు. ఈ బరాజ్‌ల నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు, చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, నీటిపారుదల శాఖ కార్యదర్శులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు సహా దాదాపు 150 మందిని విచారించిన తరువాత ఈ నివేదికను నివేదిక రూపొందించారు. ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు కమిషన్ నివేదికలో వెల్లడించినట్లు చెబుతున్నారు. ప్రధానంగా తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బరాజ్ లొకేషన్ మార్పుపై నిర్ణయం ఎవరు తీసుకున్నారు? అనే అంశంపై కమిషన్ స్పష్టతనిచ్చిందని అంటున్నారు.

## బనకచర్లపై రాజకీయ, న్యాయపరమైన పోరాటం: కేసీఆర్



సమావేశం కొనసాగించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు శుక్రవారం జరిగిన భేటీలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కూడా పాల్గొన్నారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాన్ని ప్రదర్శిస్తోందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. 'బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేలా పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేయాలి. 8న కరీంనగర్‌లో సభ తర్వాత రాష్ట్రపతిని పార్టీ ప్రతినిధి బృందం కలిసి బీసీ రిజర్వేషన్ల కోసం విజ్ఞప్తి చేద్దాం'అని కేసీఆర్ సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని కేసీఆర్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల సన్నద్ధతను ఇప్పటినుంచే ప్రారంభించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేలా గట్టిగా కృషి చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం ఎప్పుడు నిర్వహిస్తుందనే అంశంపై స్పష్టత లేదు. అయినా ఎన్నికల సన్నద్ధతకు పార్టీ నేతలు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారిద్దాం. ప్రభుత్వ విధానాలు, తెలంగాణకు జరిగే అన్యాయాలు, అసెంబ్లీ ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికల్లో పార్టీ యంత్రాంగం పూర్తి స్థాయిలో నిమగ్నమయ్యేలా కార్యాచరణ ఉంటుందని ఈ భేటీల్లో కేసీఆర్ ప్రకటించారు.

## గత ప్రభుత్వ వైఫల్యంతోనే వైటీపీఎస్ పనుల్లో జాప్యం

**యూనిట్-1ను జాతికి అంకితం చేసిన డిప్యూటీ సీఎం భట్టి**

**మంత్రులు లక్ష్మణ్, ఉత్తమ్, కోమటిరెడ్డిలతో కలిసి పనుల పురోగతిపై సమీక్ష**

మిర్యాలగూడ: గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనుల్లో ఆలస్యం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క చెప్పారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం శివారులోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) యూనిట్-1లో విద్యుత్ ఉత్పత్తిని ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు లక్ష్మణ్‌కుమార్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. పవర్‌స్టేషన్‌లో మొత్తం ఐదు యూనిట్లు ఉండగా.. రెండో యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని ఈ ఏడాది జనవరి 21 సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఒక్కో యూనిట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 800 మెగావాట్లు. ప్లాంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. రెండు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, మిగతా మూడు యూనిట్లను డిసెంబర్ నాటికి పూర్తి చేసి, వచ్చే ఏడాది జనవరి 26 నుంచి పూర్తిగా జాతికి అంకితం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వం రెండేళ్లపాటు పర్యావరణ అనుమతులపై క్లియరెన్స్ తీసుకురాకపోవడంతోనే ప్రాజెక్టు పనులు ఆలస్యమయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సమయాన్ని నిర్దేశించుకోని అనుకున్న కార్యాచరణ ప్రకారం సంవత్సరం, నెల, వారానికి చేయాల్సిన పనులపై కేలెండర్ ప్రకారం ముందుకు వెళ్లామని చెప్పారు. సంవత్సర కాలంలోనే రెండు యూనిట్లు పూర్తి చేశామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు పథకంలో కాంట్రాక్టర్ల దోపిడీ

## ఆర్డిఓ ఎల్. జీవాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన ముజాహిద్



కోరుట్ల, వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 1కోరుట్ల. జగిత్యాల జిల్లాఇందిరమ్మ ఇల్లు పథకం కింద కాంట్రాక్టర్లు ముడి సరుకుల ధరలు స్వచ్ఛందంగా పెంచి పేద ప్రజలను అప్పుల భారం వైపు నెట్టుతున్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మహమ్మద్ ముజాహిద్ ఆర్డిఓ ఎల్. జీవాకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ బస్తా. స్టీల్. ఇసుక. గుండు ధరలు నియంత్రణ లేకుండా అధికంగా వసూలు కావడం వల్ల బేసిమెంట్ స్థాయికే రూ.3 లక్షలు వ్యయం అవుతోందని ముజాహిద్ తెలిపారు. పథకం ద్వారా కలలు నెరవేర్చుకోవాల్సిన పేదలు. భారీ అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర సెక్రటరీ.సమాజ్‌వాది పార్టీ. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్.సంచార ముస్లిం తెగల సంఘం. అడ్వైజర్ మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ.ఈ దోపిడీపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి. సరుకుల ధరలపై నియంత్రణ విధించాలన్నారు.పేదలకు ఇల్లు కావాలి అప్పుల పాలు కాకూడదు. పథకాన్ని నిజంగా పేదలకు ఉపయోగపడే విధంగా అమలుపరచాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అబ్దుల్ బారి ఎంపీజే ఉపాధ్యక్షులు మొహమ్మద్ నజీబుద్దీన్ యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ కోరుట్ల ప్రెసిడెంట్. మొహమ్మద్ ఆరిఫ్. కూడా పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్, డ్రగ్స్, గంజాయి మహమ్మారిని తరిమి కొట్టాలి

## డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి నాయక్,మల్లం మహేష్



మిర్యాలగూడ, ఆగస్టు 1:- ( వార్త మిర్రర్) డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్ లను నిర్మూలించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవినాయక్, మల్లం మహేష్ కోరారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త యువ చైతన్య సైకిల్ యాత్ర లో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో యాత్ర వచ్చిన సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు స్వాగతం పలికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు మద్యపానం వల్ల యువత చెడు వ్యసనాల బారినపడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు. గంజాయి నిర్మూలన, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల రటద్దు చేయాలని గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లెల్లో డ్రగ్స్ గంజాయి యువతను చెడు మార్గంలో పట్టిస్తుందని అన్నారు. డ్రగ్స్ గంజాయి బారిన పడుతున్న యువత సామాజిక బాధ్యతలు మరిచిపోయి అయిపోయింది అనేక అగైత్యాలకు పాల్పడుతూ తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. పాలక ప్రభుత్వాలు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను డ్రగ్స్ గంజాయి మత్తులో మద్యం మత్తులో ముంచుతున్నారని విమర్శించారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగం తీసుకోవాలని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది మరచి ఇప్పటివరకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించడం లేదు కేవలం కొన్ని లక్షల ఉద్యోగాలు మాత్రమే భారతి చేసింది నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా నిరుద్యోగ యువతను మతం మత్తులో కులం మత్తులో డ్రగ్స్ గంజాయి మత్తులో ఉండేలా పాలన సాగిస్తుందన్నారు. యువతను తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుంది. యువత చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సామాజిక చైతన్యంతో సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయింది దానిని నివారించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తుంది లక్షల మంది విద్యార్థి నిరుద్యోగ యువత డ్రగ్స్ గంజాయి బారినపడి తమ యవ్వనాన్ని కోల్పోతున్నారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల మూలంగా లక్షల రూపాయలు అప్పులపాలై జీవితాలను కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. నేటి విద్యార్థులు యువత గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్ లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైకిల్ యాత్ర సభ్యులు పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, వడ్డగాని మహేష్, గద్దపాటి సుధాకర్, పోకల శశిధర్, రాజేష్, సాయితేజ పాల్గొన్నారు.

# కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

## దరిపల్లి ప్రవీణ్ కుమార్ శాలివాహన కన్వీనర్జి



సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 01( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండలంలోని కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. వీరితోపాటు కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి సంస్థాన్ నారాయణపురం మండలం నూతన కమిటీ అన్ని గ్రామాల ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థాన్ నారాయణపురం కన్వీనర్ గా చిలువేరు శంకర్, కో కన్వీనర్లుగా చిలివేరు సైదులు ఖమ్మంపాటి లక్ష్మణ్, సభ్యులుగా మురుగంటి శ్రీనివాసులు, చిలివేరు యాదయ్య, గుడ్డుపల్లి సత్యనారాయణ, చిలువేరు చిన్నస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా అందించాలని కోరారు. తదనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు మండల కమిటీ మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ నూతన కమిటి సమావేశంలో సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఓరుగంటి గోపాల్ తోపాటు తాడూరి డిసిఎం ఆంజనేయులు, తాడూరి సత్యం నమస్తే నారాయణపురం టౌన్ కుమ్మరి సంఘం ప్రెసిడెంట్ సిలివేరు నరసింహ, సభ్యులు తెలంగాణ బిక్షం చిలువేరు నారాయణ చిలువేరు వెంకటేశం చిలివేరు నరసింహ చిలివేరు అంజయ్య చిలువేరు సోమయ్య మురిదొడ్డి శ్రీను కొట్లూరి చిలివేరు లింగయ్య నవీన్ చిలువేరు శంకర్ చిలువేరు జంగయ్య రమేష్ చిలివేరు బిక్షమయ్య చిలువేరు రమేష్, మంచాల యాదయ్య చిలువేరు జంగయ్య చిలివేరు శ్రీశైలం చిలివేరు కృష్ణయ్య చిలువేరు అంజయ్య చిలివేరి వెంకటేష్ చిలివేరు అంజయ్య చిలువేరు పెద్దయ్య బొడ్డుపల్లి లక్ష్మయ్య చిలివేరి కృష్ణయ్య చిలువేరు పెంటయ్య గుడిపల్లి సత్యనారాయణ చిలివేరు గాలయ్య కొట్లూరి లక్ష్మయ్య తోపాటు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావాలి

## ప్రభుత్వ భూములు సర్వే చేసి

## ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ 120 గజాల భూమిని కేటాయించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరిలో సుందరయ్య భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జాంగిర్ మాట్లాడుతూ భుక్తి కోసం, పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం రాచరిక వ్యవస్థకు, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా బక్క చిక్కిన పేదలను ఒక్కటి చేసి వారి చేత బంధుకూలు పట్టించి సాయుధ రైతాంగ పోరాటంలో ముందు నడిచిన పోరాట యోధుడు, వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన భూ పోరాటాల దిక్సూచి కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 19వ వర్ధంతి స్ఫూర్తితో పేదలు, వ్యవసాయ కూలీలు మరోసారి భూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అనంతరం ' భూ భారతి - భూ సమస్యలను పరిష్కరిస్తుందా " అనే అంశంపై చర్చా వేదిక కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు, ఆనాడు వెట్టి చాకిరికి, దోపిడికి, బానిస విధానానికి ఆత్మగౌరవ పోరాటాలు, భూమి బుక్తి విముక్తి పోరాటాలు నిర్వహిస్తే ప్రజలు నేటి వరకు స్వేచ్ఛగా జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఐలు జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవయ్య పాల్గొని మాట్లాడగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 1జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో శుక్రవారం రోజు రక్షా బంధన్ వేడుకలు ధర్మ జాగరణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ ప్రముఖ్ మాట్లాడుతూ అన్నంటే చెల్లెలికి ధైర్యం, తమ్ముడి క్షేమమే అక్కకి ముఖ్యం ఇదే రాఖీ పండగ సారాంశం. నేను నీకు రక్షా నీవు నాకు రక్షా మన మిద్దరం దేశానికి ధర్మానికి రక్షా అని చేసుకునే పండగే ఈ రక్షా బంధన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఖండ సంపర్క ప్రముఖ్ పందిరి లక్ష్మి నర్సయ్య, ఆలూరు మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మెక్కొండ శేఖర్, రాజు, పురోహితులు రామకృష్ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కూనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కూనూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి అవి ఏ దశలో ఉన్నాయి అని ఎంపి డి ఓ ని అడిగి తెలుసుకున్నారు ఇప్పటివరకు నిర్మాణ పనుల జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయ అధికారులను అడిగారు, నిర్మాణానికి ఉపయోగించే ఇసుక, ఇటుక లని పరిశీలించారు ఇసుక,సిమెంట్, స్టీల్,ఇటుక వంటివి రేట్లు మాట్లాడి తక్కువ ధరలకే ఇప్పిస్తున్నారని అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెలిపారు



## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి చిరంజీవి

నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధి చందూరు మండలం పుల్లెంల గ్రామంలో ఇటీవల బొడ్డుపల్లి మంగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన భారత రాష్ట్ర సమితి మండల నాయకులు బొడ్డుపల్లి చిరంజీవి, వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాఅని తెలిపారు ఈ కార్యక్రమములో లక్ష్మీ నరసింహ, కాలనీవాసులు వారి కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు



## వార్త మిర్రర్ ఎఫెక్ట్..... పేరుకేమో హైటెక్ లోన చూస్తే లోటెక్ వార్తకి స్పందించిన అధికారులు..




మాదాపూర్ వార్త మిర్రర్ : గురువారం ప్రచురించిన వార్త కథనానికి పేరుకేమో హైటెక్ లోన చూస్తే లోటెక్ అను వార్త కథనానికి డ్రైనేజీ నీరు పొంగి పొర్లి రోడ్ పైన విద్యార్థులు, ప్రజలు, వాహన దారుల, ఐ టీ ఎంప్లాయిస్, వ్యాపారులు ఇక్కట్లను వార్త మిర్రర్ పత్రిక ద్వారా తెలిపిన విషయం విదితమే ఈ డ్రైనేజీ సమస్య పై స్పందించిన అధికారులు మాదాపూర్ డివిజన్ పరిధిలోని వడ్డెర బస్తీ, గుట్టల బేగంపేట్, కాకతీయ హిల్స్, ప్రాంతాలలో శుక్రవారం హెచ్ఎం డబ్ల్యు ఎస్అండ్ ఎస్ బీ అధికారులు పర్యటించి సమస్యను కొలికి తెచ్చారు. సమస్య తీరినందుకు స్థానికులు ధన్యవాదాలు తెలుపుతూ వార్త కథనం తమ పత్రికలో ప్రచురించి సంబంధిత అధికారుల దృష్టి కి తీసుకువచ్చిన పాత్రికేయులకు ధన్యవాదములు తెలిపారు. మళ్లీ ఎప్పుడు ఇలా అలసత్వం జరగకుండా పిర్యాదు చేసిన వెంటనే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు.

## పోలీస్‌ల చాక చక్యం తో స్మార్ట్ ఫోన్ రికవరీ, బాధితునికి అప్పగింత




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 1జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట శివారులో ఇటీవల జరిగిన మొబైల్ దొంగతనానికి సంబంధించి రాయికల్ పోలీసులు తక్షణ స్పందనతో దొంగను పట్టుకొని, దొంగిలించిన స్మార్ట్ఫోన్ ను బాధితునికి తిరిగి అప్పగించారు. వివరాల్లోకి వేళ్తే మండలం లోని కిష్టంపేట కు చెందిన కచ్చకాయల గంగారెడ్డి అనే రైతు తన వ్యవసాయ తోటలో పని చేస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తి ఒక బైక్ పై వచ్చి, ఆయన ఎక్స్ ఎల్ బైకు లోపల పెట్టిన మొబైల్ ఫోన్ ను అపహరించాడు. ఈ సందర్భంగా కిష్టంపేట తాజా మాజీ సర్పంచ్ జనా స్వరూప గోపి, ఉపసర్పంచ్ చింతలపెల్లి రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తంగెల్ల రమేష్, ఆకుల శ్రీనివాస్, కోల రాజకుమార్, గ్రామనాయకులు ఎస్ ఐ సుధీర్ రావుకు ధన్యవాదములు తెలిపారు.

## మాన్ సూన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పలు కాలనీలో పర్యటించిన డిప్యూటీ కమిషనర్ శశిరేఖ....



మియాపూర్ వార్త మిర్రర్ : వర్షాకాల ప్రత్యేకపారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి నాగిరెడ్డి , జిహెచ్ఎంసి ఆయా శాఖల సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని అమన్ కాలనీ చిరంజీవి నగర్ ప్రగతి ఎనక్లేవ్ కాలనీలలో పాదయాత్ర చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పారిశుద్ధ్య చర్యల స్పెషల్ డ్రైవ్లో భాగంగా డిప్యూటీ కమిషనర్ తో పాటు జీహెచ్ఎంసీ సిబ్బందితో కలసి మియాపూర్ డివిజన్ పరిధిలోని చిరంజీవి నగర్, అమన్ కాలనీ, ప్రగతి ఎనక్లేవ్ కాలనీల్లో పాదయాత్ర చేస్తూ కాలనీల ప్రజలను చైతన్య పరుస్తూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేయాలని, వర్షపునీరు ఇంటి పరిస రాల్లో నిలువ ఉండకుండా చూడాలని సూచించారు,చిరంజీవి నగర్, అమన్ కాలనీ ప్రగతి ఎనక్లేవ్ కాలనీలలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, కాలనీల ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధికోసం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను విడతల వారిగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డిఈ దుర్గాప్రసాద్, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఎంటమాలజి ఏఈ చిన్న రమావత్, శానిటేషన్ ఎస్ఆర్పి మహేష్, స్థానిక నాయకులు, సుప్రజ, మహమ్మద్ ఖాజా, అప్రోజ్,జహంగీర్,రామ్ ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాల చిన్నారుల మధ్య ముస్తాపేట తనిష్క పుట్టినరోజు వేడుకలు

## మనసురాబాద్ వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ



వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం మల్లికార్జున్ నగర్ డ్రై క్లీనింగ్ యజమాని ముస్తాపేట చెన్నప్ప –కళ్యాణి దంపతుల కూతురు ముస్తాపేట తనిష్క పుట్టినరోజు వేడుకలు కిడ్జ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించి, చిరు కానుకలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం చిన్నారి ముస్తాపేట తనిక్ష తల్లిదండ్రులు మనసురాబాద్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు వృద్ధులు చిన్నారిని ఆశీర్వదించారు

# వచ్చే జనవరి వైటిపిఎస్‌లో అన్ని యూనిట్లలో ఉత్పత్తి

### యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ -1 లోని 800 మెగావాట్ల విద్యుత్ యూనిట్-1ను జాతికి అంకితం చేసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క



మిర్యాలగూడ ఆగస్టు 1:-( వార్త మిర్రర్) ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇదివరకే రూపొందించిన క్యాలెండర్ ను తూచా తప్పకుండా పాటించాలన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లతో కలిసి నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ -1 లోని ఒకటవ యూనిట్ జాతికి అంకితం చేశారు. అంతేకాక 970 కోట్ల రూపాయలతో వై టి పి ఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవం కింద మొక్కలు నాటారు.అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో గా అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటిపీఎస్ అధికారులు పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలన్నారు. సంవత్సర కాలంలోనే స్టేజ్ ఒన్ లోని రెండు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ అందించడం పట్ల ఆయన వైటిపీఎస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు . డిసెంబర్లో గా అన్ని యూనిట్లను పూర్తి చేసి జనవరి 1 ,2026 నుండి పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేలా సమయాన్ని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రోటోకాల్ ను పాటించాలని, అంతేకాక యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు బాగున్నాయనే విధంగా అభివృద్ధి చేయాలని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల, ఆస్పత్రులు నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. పవర్ స్టేషన్ ఆవరణలోని డిఏవి పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలను పవర్ స్టేషన్ లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పనికొచ్చే విధంగా ఆసుపత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. బొగ్గు లారీలు, బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని, యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం ,భూసేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలోనే విష్ణుపురం డబుల్ రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. 93 కిలోమీటర్ల డబుల్ లైన్ రైల్వే పనులకు సరైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రానందున ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటికీ సామాజిక బాధ్యతగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రాజెక్టు నుండి ఎలాంటి సహాయం అందించడం లేదని తెలిపారు. భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ కోరారు. కోల్పోయిన రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సిఎస్ఆర్ కింద నిధులు విడుదల చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. వైటిపిఎస్ లోని అన్ని విభాగాలలో లాగ్ బుక్ ఆన్లైన్లో నమోదు తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఉద్యోగి కార్డుతోనే యాక్సెస్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని యూనిట్ల లో పాటించే ప్రోటోకాల్ ను చార్ట్ లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రోటోకాల్ అప్డేట్ చేయాలని, పాఠశాల ఆస్పత్రుల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని యూనిట్లను నిర్దేశించిన ప్రకారం డిసెంబర్లో గా పూర్తి చేసి వచ్చే సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నాటికి అనుకున్న స్థాయిలో విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటీపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు. వైటీపీఎస్ కు సంబంధించి రెండు యూనిట్లను పూర్తి చేయడం జరిగిందని, స్టేజి -2 లో ఉన్న మూడు యూనిట్లు ఇదివరకే నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని, కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైన్, ఇతర పనులపై ఆయన వివరాలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వైటిపిఎస్ లోని యూనిట్ ఒన్ ద్వారా 800 మెగావాట్ల విద్యుత్తు అందించే యూనిట్ ను జాతికి అంకితం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గత జనవరి 21న రెండవ యూనిట్ ను జాతికి అంకితం చేశామని, స్టేజ్ ఓన్ లోని అన్ని యూనిట్లు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా స్టేజి- 2 కు సంబంధించిన యూనిట్లలో టార్గెట్ ఏర్పాటు చేసుకొని, డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు జనవరి 26 నుండి పూర్తిగా జాతికి అంకితం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు వైటిపిఎస్ కు సంబంధించిన పర్యావరణ అనుమతులను క్లియరెన్స్ తీసుకురాక పోవడం వల్ల రెండు సంవత్సరాలు ప్రాజెక్టు పనులు ఆలస్యం అయ్యాయని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సమయాన్ని నిర్దేశించుకొని, అనుకున్న కార్యాచరణ ప్రకారం సంవత్సరం, నెల, వారానికి చేయాల్సిన పనులపై క్యాలెండర్ ప్రకారం ముందుకు వెళ్లి సంవత్సర కాలంలోనే రెండు యూనిట్లు పూర్తి చేయడమే కాక, ఈ డిసెంబర్ నాటికి మిగతా యూనిట్లు పూర్తి చేసేందుకు ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. విద్యుత్ యూనిట్ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలపై పడే భారాన్ని తగ్గించాలని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. విద్యుత్ ఉత్పదనతో పాటు, వైటిపిఎస్ లో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ఏర్పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి, అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేస్తున్నామని, సిబ్బందికి క్వార్టర్స్ కట్టిస్తున్నామని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రహదారులు దెబ్బతినకుండా సిసి రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం పరిహారాన్ని గాలికి వదిలేస్తే తాము ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఉద్యోగాలు, పునరావాసం కల్పిస్తున్నామని, పులిచింతల కింద చిట్యాల మండలంలో నష్టపోయిన రైతులకు కూడా ఉద్యోగాలు, పరిహారం అందజేస్తున్నట్లు వెల్లడించారు.శాసనమండలి సభ్యులు కె.శంకర్ నాయక్ ,నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై. రాజశేఖర్రెడ్డి, జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్కో హెచ్ఆర్ డైరెక్టర్ వి.కుమార్ రాజు, వైటీపీఎస్ పర్యవేక్షక ఇంజనీర్, ఇతర ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ ఎడిటింగ్ ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి

వార్త మిర్రర్ మోత్కూర్ ఆగస్టు 1 : ఎడిటింగ్ ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఏర్పడి ఆగస్టు మూడో తారీకు 29 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా యావత్ తెలంగాణలో ఉన్న ఎరుకల జాతి ప్రజలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే 29వ ఆవిర్భావ సభకు వందలాదిగా తరలిరావాలని జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు మాన్పాటి కృష్ణ మండల అధ్యక్షులు ఉండాటి కృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రతి ఎరుకల కుటుంబం నుంచి ఇద్దరు చొప్పున వచ్చి ఇట్టి ఆవిర్భవ సభను విజయవంతం చేయగలరని కోరడం జరుగుతుంది మన ఐక్యమత్యమే మన బలం కావున మనకు జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వ ముందటకు తీసుకెళ్లండి మనమంతా ఏకమై ఐక్యమత%శీ% తో పోరాడితే తప్ప మన హక్కులను సాధించలేం కాబట్టి వలికి ప్రభాకర్ గారి నాయకత్వన్న మనకు న్యాయం జరుగుతుంది కావున ప్రభుత్వానికి మన బలం చూపించుటకు విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరి బాధ్యత కావున ఎరుకల జాతిలో ఉన్నటువంటి మేధావులు ఉద్యోగస్తులు మహిళలు యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా మనవి చేయుచున్నాము జై కురు జేఏకలవ్య జై నాంచారమ్మ



### శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో

## కుంకుమ ఘనంగా పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 1 : జగిత్యాల పట్టణం చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం తేదీ: 01.08.2025, శ్రావణ మాసం, శుక్ల పక్షం, రెండవ శుక్రవారం అష్టమి పర్వ దినం పురస్కరించుకొని, అమ్మవారికి 50 మంది మాతలు కుంకుమార్చన, పంచామృతాలతో అభిషేకం, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారంలు, ప్రతి శుక్రవారం ఒక చీర బహుకరించడం జరుగుతుంది. ఇట్టి చీరలను బహుకరించిన వారు వడ్లగట్ట గోపి – స్వాతి దంపతులు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, శ్రీనిజ, లత, సుజాత, రజిత, ప్రసన్న, దివ్య, దితదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాలో, గడిలో పుట్టిన వారికి పేదల బాధలు తెలవవు

### 20 నెలలు గడిచిన దివ్యాంగుల, చేయూత పెన్షన్ల పెంపు జాడ లేదు : మంద కృష్ణ మాదిగ




మిర్యాలగూడ , ఆగస్టు 1:- (వార్త మిర్రర్) దివ్యాంగుల, చేయూత పెన్షన్లు పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి పెంచలేదు.. ఎందుకు పెంచరు అని అడగాల్సిన ప్రతిపక్షం అడగలేదని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విమర్శించారు. మిర్యాలగూడ శ్రీ ఫంక్షన్ హాలులో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన వికలాంగుల, చేయూత పెన్షనర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో ప్రచారంలో అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ.6,000లు, వృద్ధులకు రూ.4,000లు ఇస్తామని పిసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి చెప్పగా, అదేవిధంగా ముఖ్యమంత్రిగా ఉన్న కేసిఆర్ కూడా అదే స్థాయిలో పెన్షన్ ఇస్తామన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన పెంచుతామని చెప్పిన రేవంత్ పెంచక పోగా, ఎన్నికలలో హామీ ఇచ్చిన కెసిఆర్ ప్రతిపక్షంలో ఉండి అడగలేక పోతున్నారని ఆరోపించారు. రేవంత్ బంగ్లాలో పుట్టగా, కెసిఆర్ గడిలో పుట్టిన వారని వారికి పేదల బాధలు ఎలా తెలుస్తాయన్నారు. తాను రిక్షా, ఆటో రిక్షా నడిపి పేదల బతుకులు తెలిసిన వాడినని ఆయన అన్నారు. చేయూత, వికలాంగుల పెన్షన్ పొందే వారు పేదలే ఉన్నారని వారి కోసం ఉద్యమించాలని రాష్ట్ర వ్యాప్తంగా తిరిగానని ఆయన తెలిపారు. పెన్షన్లు పెంచాలని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబును తాను ఎన్నికల ముందు కోరగా ఆయన గెలిచిన అనంతరం మే నెలలో హామీ ఇచ్చానని అధికారం చేపట్టని నాటి నుండి అమలు చేస్తున్నారని సిఎం అంటే అలా ఉండాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్ల పెంపు కోసం మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పర్యటన అనంతరం హైదరాబాద్ లో భారీ ఎత్తున సభ నిర్వహించి ప్రభుత్వానికి డిమాండ్ చేద్దామన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు దైద సత్యం, వికలాంగుల హక్కుల పోరాట సమితి సమన్వయ కర్త జానకిరామయ్య, జాతీయ వైస్ చైర్మన్ అందే రాంబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం ఖాసిం, నాయకులు ఎండి.అహ్మద్ ఖాన్, రాష్ట్ర, జిల్లా, పట్టణ అధ్యక్షులు గీద్దె రమేష్, వెంకన్నయాదవ్, నాగరాజు, చైతన్య రెడ్డిలు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 01: యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి సతీష్ పాల్గొని వారి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది డప్పు వాయిద్యాలతో, ఆటపాటలతో, సాంప్రదాయ నృత్యాలతో, పులి రాజు వేషధారణతో బోనాలను నెత్తినెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి సతీష్ విద్యార్థులకు బోనాల పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల విశిష్టతలు విద్యార్థులకు తెలుస్తాయని ప్రిన్సిపాల్ శ్వేత బౌన్స్ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ ఐ ఎం వెంకటరెడ్డి, కోఆర్డినేటర్స్ రఘు వంశీ, కామేశ్వరి,ప్రీతి, ఏవో గోపీచంద్, డీన్ దుర్గాప్రసాద్, ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు. సిబ్బంది పాల్గొన్నారు..

## విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర మంత్రిని కలిసిన విశ్వవిద్యాలయాల ఉద్యోగులు



సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఆగస్టు 1.. అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు భవాని శంకర్ హెూత, వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జన్ నేతృత్వంలో కోశాధికారి ఖదీర్ ఖాన్ శుక్రవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జరిగిన భేటీ లో విశ్వవిద్యాలయ ఉద్యోగుల దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ సమస్యలను వారితో చర్చించారు. విశ్వ విద్యాలయ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ కోరినట్టు నేతలు తెలిపారు. విశ్వ విద్యాలయ పాలక మండలిలో ఉద్యోగుల ప్రతినిధులుగా, పాలక మండలి బోధనేతర ఉద్యగులకు సభ్యత్వాన్ని ఇవ్వాలని, ఉద్యోగుల క్వార్టర్స్ నిర్మాణానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుండి నిధులు కేటాయించాలని, తో పాటు ఇతర సమస్యలను మంత్రి దృష్టి కి తీసుకువెళ్లినట్టు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శం: మీనాక్షి నటరాజన్

### బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు కేంద్రం సహకరించాలి: కె ఎల్ ఆర్



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 1 ... తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు.జనహిత పాదయాత్రలో భాగంగా రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీజీ ఇచ్చిన కులగణన హామీ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నిలబెట్టిందని చెప్పారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు జనహిత పాదయాత్ర కొనసాగతుందన్నారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని కేఎల్ఆర్ గుర్తుచేశారు.దేశానికి ఆదర్శంగా నిలిచిన బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణను కేంద్రం కాలు అడ్డు పెట్టకుండా రాష్ట్ర కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కుంకుమార్చన కార్యక్రమం...

### దేవస్థానం కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 25 చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శుక్రవారం రోజున10 గంటలకు శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం పర్యవేక్షణలో మహిళ భక్తులచే సామూహిక కుంకుమార్చన,శ్రావణమాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీ ఉమెన్స్ క్లబ్ తరుపున అన్ని పూజ సామాగ్రికి కూడా వారే ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. మహిళలు ఒక కొబ్బరికాయ తీసుకొని రాగలరు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు సంతోష్ కుమార్ శాస్త్రి కుంకుమార్చనల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందులో భాగంగా ఉమెన్స్ క్లబ్ తరుపున ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ అర్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని అని అన్నారు.ఈ పూజ ద్వారా వారి కుటుంబాలలో సుఖ సంతోషాలు తో అభివృద్ధి చెందాలని అన్నారు.శ్రావణమాసములో శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని కోరుతున్నాము.కార్యక్రమంలో బత్తుల శ్రీశైలం, ఎలక రాజు మల్లేష్,ఉదరి శ్యాంసుందర్ ఉష్కాగుల శ్రీనివాస్, తూర్పునూరు మల్లేష్, తూర్పునూరు నరసింహ,చేవగోని మహేష్,ఆరుట్ల లింగస్వామి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాసుల వెంకటేష్,శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజర్ ఎడ్ల హిమబిందు,సభ్యులు బసిరెడ్డి అరుణ,సామినేని దీపిక,దింటకుర్తి నాగలక్ష్మి,రాచకొండ శ్రీలత,ఎడ్ల అక్షయ,మహిళ భక్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కుమ్మర్లు రాజకీయాల్లో ముందుండాలి: దరిపల్లి ప్రవీణ్‌కుమార్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 01 : కుమ్మర్లో రాజకీయంగా చైతన్యం ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లక్కారం పరిధిలో గల జయశ్రీ ఫంక్షన్ హాల్ లో మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుమ్మర్ల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అడ్అక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్ గా సిలివేరు శ్రీనివాస్ ను, కో-కన్వీనర్ గా సిలువేరు వెంకటేష్ , తాడూరి వెంకటేష్ ను , సభ్యులుగా తిగుళ్ల నరసింహ, కోర్పూరి లింగయ్య, బొడ్డుపల్లి మల్లేష్, పోలేపల్లి ముత్యాలు, సిలివేరు నరేష్, రాదరపు జంగయ్యలను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, కుమ్మర్లకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, కుమ్మరి కులవృత్తి చేసుకునే వారికి ఉచితంగా మట్టిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్,జిల్లా కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, మాజీ ఉప సర్పంచ్లు మల్కాజిగిరి కృష్ణ, తీగుళ్ల చంద్రయ్య,నాయకులు చిలువేరు జంగయ్య, నరసింహ,వెంకటేష్,గాలయ్య,ముత్యాలు, వెంకటేష్,నరసింహ, శ్రీకాంత్,కృష్ణ,నరసింహ, అంజయ్య, మల్లేష్, జిల్లా నాయకులు తాడూరి సత్యం, తాడూరి ఆంజనేయులు, బొడ్డుపల్లి రాజు తదితర కుమ్మర్లు పాల్గొన్నారు..

# బ్యాంకు కాలనీలో హిందువుల గుళ్లపై జరిగిన దాడులను ఖండిస్తున్నాము

### బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి



ఎల్బీనగర్ 01, ఆగస్టు : బి ఏన్ రెడ్డి నగర్డివిజన్ పరిధిలోని బ్యాంకు కాలనీ లో ఉన్న పోచమ్మ ఎల్లమ్మ గుడి పైన ఉన్న మండపాలను హయత్ నగర్ ఎమ్మార్వో తన సిబ్బంది తో వచ్చి అన్యాయంగా కూల్చి ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ డివిజన్ పార్టి అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి పరిసర కాలనీ వాసులు మరియు హిందూ బంధువులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా అరవింద్ రెడ్డి మాట్లాడుతూ ఎవరో ఆకాశ రామన్న ఫిర్యాదు ఇచ్చాడని ఎమ్మార్వో తన సిబ్బంది తో వచ్చి కూల్చి వేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. రాచ కాలువ మీద అక్రమంగా ఇళ్ళు నిర్మిస్తున్నారని ఎమ్మార్వో కి ఏన్ని సార్లు ఫిర్యాదు చేసిన స్పందించ లేదని, నిజంగా వృత్తి పట్ల చిత్త శుద్ధి ఉంటె రాచ కాలువ మీద నిర్మించిన ఇళ్లను వెంటనే కూల్చివేయాలని, హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా వ్యవహరించటం సరైనది కాదని, హిందువుల మనోభావాలు దెబ్బతీసిన ఎమ్మార్వో పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో గాయత్రినగర్ ఫేస్ 4 అధ్యక్షులు మనోజ్ గౌరీశెట్టి, వెంకటేశ్వరా కాలనీ అధ్యక్షులు కృష్ణ, గాయత్రినగర్ బ్యాంకు కాలనీ అధ్యక్షులు శేఖర్ , భవాని ఎనక్లేవ్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, రాంబాబు నాయక్, శ్రీశైలం పెద్ద ఎత్తున పరిసర కాలనీ వాసులు ,మహిళలు పాల్గొన్నారు.



# ఆత్మీయ సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ తార్నాక లోని ఆత్మీయ సాంస్కృతిక సంస్థల యజమానులు డాక్టర్ లక్కరాజనిర్మల నివాసంలో ఘనంగా వరలక్ష్మి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమన్న సతీమణి హైమవతి భీమన్న మహిళా మండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రెండవ శుక్రవారం కావడంతో అందరూ ఆనందసహాలతో వరలక్ష్మి పూజలు నిర్వహించి ఆనందంగా తాంబూలాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో దంపతులతో పాటు వారి అమ్మాయి ప్రియాంక ప్రత్యూష, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అన్నంత పనీ చేసిన ట్రంప్

### 25 శాతం సుంకాలు ఇక అధికారికం

### అధికారిక ఉత్తర్వులపై సంతకం

### భారత్‌పై పెంపు, పాక్‌పై 10% తగ్గింపు

### 69 దేశాలకు వడ్డింపులు, వారంలో అమల్లోకి



వాషింగ్టన్/న్యూఢిల్లీ: తంపులమారి ట్రంప్ అన్నంత పనీ చేశారు. భారత్‌పై తాజాగా ప్రకటించిన 25 శాతం సుంకాలపై అమెరికా అధ్యక్షుడు అధికారిక ముద్ర వేశారు. ఈ మేరకు ఉత్తర్వులపై గురువారం సంతకం చేశారు. అంతేగాక పదుల కొద్దీ దేశాలపై కూడా సుంకాల కొరడా ఝుళిపించారు. తద్వారా అంతర్జాతీయంగా మరోసారి వాణిజ్య కల్లోలానికి తెర తీశారు. తాజా జాబితాలో లేని దేశాలకు 10 శాతం టారిఫ్ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అత్యధికంగా సిరియాపై 41 శాతం, పలు దేశాలపై అత్యల్పంగా 10 శాతం టారిఫ్‌లు వడ్డించారు. ఇవి ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే పాకిస్తాన్‌పై మాత్రం టారిఫ్‌లను 29 నుంచి 19 శాతానికి తగ్గించడం విశేషం. తాజాగా టారిఫ్‌లు విధించిన జాబితాలో 69 దేశాలున్నాయి. మరిన్ని దేశాలు తమతో చర్చలు జరుపుతున్నా, వాటి ప్రతిపాదనలు పరస్పర వర్తక లోటును పూడ్చేలా లేవంటూ ట్రంప్ పెదవి విరిచారు. ఈ నేపథ్యంలో త్వరలో మరిన్ని టారిఫ్ పెంపుదలలు ఉంటాయని వైట్‌హౌస్ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. దీనిపై అధ్యక్షుడే ప్రకటన చేస్తారన్నారు. ఉత్తర అమెరికా వర్తక ఒప్పందం కింద అమెరికాలోకి ప్రవేశించే కెనడా, మెక్సికో ఉత్పత్తులకు సుంకాల బాదుడు నుంచి మినహాయింపు ఇచ్చారు. అయితే అమెరికాలోకి ఫెంటానిల్ భారీ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కెనడా విఫలమవుతోందని వైట్‌హౌస్ ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్పత్తులపై టారిఫ్‌లను 25 నుంచి 35 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించింది. మెక్సికోకు మాత్రం పలు ఉత్పత్తులపై విధించిన 30 శాతం టారిఫ్‌లను సంప్రదింపులకు వీలుగా 90 రోజుల గడువిచ్చారు. అయితే ఆటోయేతర, లోహేతర వస్తువులకు మాత్రం గడువు ఇవ్వలేదు. మెక్సికో నుంచి ఉక్కు, అల్యుమినియం, రాగిపై 50 శాతం టారిఫ్‌లు, ఆటో ఉత్పత్తులపై 25 శాతం తప్పవని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. ట్రంప్ కొద్ది నెలల క్రితం ప్రపంచ దేశాలపై ప్రకటించిన టారిఫ్‌లు ఆగస్టు 1 నుంచే అమల్లోకి రావడం తెలిసిందే. భారత ఆర్థిక వ్యవస్థ మృతప్రాయమైనది అంటూ బుధవారం ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. మన ఎగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్టు తాజా ఉత్తర్వుల్లో ఆయన పునరుద్ఘాటించారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకు ప్రకటించిన పెనాల్టీ శాతాన్ని మాత్రం తాజా ఉత్తర్వుల్లో వెల్లడించలేదు. వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాల్లో అమెరికా ప్రమేయాన్ని అంగీకరించేందుకు భారత్ ఇప్పటికే ససేమిరా అనడం తెలిసిందే. అమెరికాపై భారత్ సుంకాలు దారుణంగా ఉన్నాయంటూ ట్రంప్ ఇటీవలే విమర్శించడం, దేశ ప్రయోజనాలను అన్ని రకాలుగా కాపాడతామని కేంద్రం ప్రకటించడం తెలిసిందే. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల నడుమ చర్చలు కొనసాగుతుండగానే బుధవారం ట్రంప్ 25 శాతం సుంకాలు బాదారు. ఇక అమెరికాకు ఎగుమతులపై 15 శాతం టారిఫ్‌లకు దక్షిణ కొరియా ఇప్పటికే అంగీకరించింది. వాటిపై 25 శాతం బాదుడు తప్పదంటూ ట్రంప్ తొలుత హెచ్చరించారు. దాంతో ఆయన నిర్ణయించే అమెరికా ప్రాజెక్టుల్లో 350 బిలియన్ల మేరకు పెట్టుబడికి ఒప్పుకుంది. ఇక అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటైన చైనాపై టారిఫ్‌లను ట్రంప్ ఏ మేరకు నిర్ణయిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఆగస్టు 12 నాటికి ఒప్పందం కుదుర్చుకోవాల్సిందిగా ఆ దేశానికి ఆయన ఇప్పటికే అల్టిమేటమివ్వడం తెలిసిందే. ఇరు దేశాల నడుమ పలు అంశాలపై వర్తక విభేదాలు కొనసాగుతున్నాయి.

#### దేశ ప్రయోజనాలు కాపాడతాం: కేంద్రం

ట్రంప్ వ్యాఖ్యలు, తాజా ఉత్తర్వులపై కేంద్రం ఆచితూచి స్పందించింది. "ద్వైపాక్షిక వాణిజ్య భాగస్వామ్యం అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నిలిచింది. ఇరు దేశాలు విశ్వసించే ఎజెండాకు కట్టుబడి ఉన్నాం. ఈ బంధం సజావుగా సాగుతుందని విశ్వసిస్తున్నాం" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లకు ప్రతీకారంగా జరిమానా విధిస్తామన్న ట్రంప్ ప్రకటనను మీడియా ప్రస్తావించగా ఈ విషయంలో జాతి ప్రయోజనాలకు అనుగుణంగా మాత్రమే నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కన్వీనర్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఇబ్రహీం జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్ట్ 01 : చౌటుప్పల్ మున్సిపల్ పరిధి బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి,మైనార్టీ నాయకులు ఇబ్రహీం జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తనంతరం కేక్ కట్ చేయించి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలతో పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడూరి పరమేష్,చిన్నం బాలరాజు, టౌన్ యువత అధ్యక్షులు తోర్పునూరి నరసింహ,ఆరుట్ల లింగస్వామి వలందాసు సతీష్, గజేంద్ర, శంకర్ రెడ్డి,ముషీర్ ఢిల్లీ శంకర్ రెడ్డి,నలపరాజు రమేష్, తూర్పునూరి మల్లేష్ గౌడ్,చెవగోని మహేష్ గౌడ్ మెట్టు మహేశ్వర్ రెడ్డి,మలిగే బాలకృష్ణ, పిల్లలమర్రి సాయికుమార్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా 'స్కార్పియో'లో కొత్త ఫీచర్లు



మహీంద్రా అండ్ మహీంద్రా తన పాపులర్ స్కార్పియో-ఎన్ ఎస్‌యూవీకి లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్)ను ప్రవేశపెట్టినట్లు తెలిపింది. దాంతోపాటు రూ.20.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ధర కలిగిన కొత్త జెడ్ 8 టీ వేరియంట్‌ను కూడా విడుదల చేసింది. స్కార్పియో-ఎన్‌ను ప్రవేశపెట్టి మూడేళ్ల అయినట్లు కంపెనీ తెలిపింది. ఇప్పటి వరకు 2.5 లక్షల మంది ఈ సిరీస్ కస్టమర్లను సంపాదించుకున్నట్లు పేర్కొంది. కొత్తగా తీసుకొచ్చిన లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్)ను జెడ్ 8 ఎల్ వేరియంట్‌లో ప్రవేశపెడుతున్నట్లు ఎం అండ్ ఎం చెప్పింది. ఫార్వర్డ్ కొలిషన్ వార్నింగ్, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ విత్ స్టాప్ అండ్ గో, స్మార్ట్ పైలట్ అసిస్ట్, లేన్ డిపార్చర్ వార్నింగ్, లేన్ కీప్ అసిస్ట్, ట్రాఫిక్ సైన్ రికగ్నిషన్, హై బీమ్ అసిస్ట్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లను ఇది కలిగి ఉన్నట్లు పేర్కొంది. ఈ ఫీచర్లు డ్రైవర్ అవగాహనను పెంచేందుకు, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గించడం లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు కంపెనీ తెలిపింది. అదనంగా మహీంద్రా తన ఐసీఈ ఎస్‌యూవీ ఇంజిన్‌లో స్పీడ్ లిమిట్ అసిస్ట్, ఫ్రంట్ వెహికల్ స్టార్ట్ అలర్ట్ అనే రెండు కొత్త ప్రత్యేక ఫీచర్లను ప్రవేశపెట్టింది. వెహికిల్ నిర్దిష్టమైన వేగాన్ని దాటినప్పుడు స్పీడ్ లిమిట్ అసిస్ట్ యాక్టివ్ అయి డ్రైవర్‌కు సమాచారం తెలియజేస్తుంది. సింగిల్ బటన్ ప్రెస్ చేయడం ద్వారా క్రూయిజ్ కంట్రోల్ సెట్టింగ్‌ను వాడుకోవచ్చు. ఫ్రంట్ వెహికల్ స్టార్ట్ అలర్ట్ ద్వారా ముందున్న వాహనం కదలడం ప్రారంభిస్తే వీడియో, ఆడియో ఫీడ్ బ్యాక్‌ను అందిస్తుంది. ఇది ట్రాఫిక్‌లో చాలా ఉపయోగపడుతుందని కంపెనీ చెప్పింది.